క్లుప్తంగా

మాదక ద్రవ్యాలతో అనర్థాలు



మాట్లాడుతున్న డీఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ రవిబాబు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సీఐ యువరాజు, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగునకు చర్యలు

ఉరవకొండ: ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ తిప్పేనాయక్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలో చేస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈఓ గౌస్‌సాహెబ్‌తో కలిసి ప్రత్యేక అధికారి మాట్లాడారు. పట్టణంలో 20 వార్డుల్లో ప్రతి వార్డులో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

రాయదుర్గంటౌన్: బేడ బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బేడ బుడగ జంగాల పిల్లలు చదువుకోవాలా? అడుక్కోవాలా? అనే నినాదంతో ముద్రించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ జేసీ శర్మ కమిషన్ వేసి నివేదిక సమర్పించినా తీర్మానాలతోనే ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి బేడగ జంగాల ప్రజలకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శంకర్, మారేష్, సురేష్, ఆనంద్, కృష్ణప్ప, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో పారదర్శక జాబితా

రాయదుర్గంటౌన్: పారదర్శకత, జవాబుదారీతనం కోసమే బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ ఇస్తున్నట్లు ఈఆర్ఓ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక డ్వామా హాల్‌లో బీఎల్ఓలకు ఓటరు జాబితాపై జాతీయ స్థాయి శిక్షణ ప్రారంభించారు. నియోజకవర్గంలో మొత్తం 296 మంది బీఎల్ఓలు ఉండగా, రోజుకు 50 మంది బీఎల్ఓల చొప్పున ఈనెల 16 వరకు శిక్షణ నిర్వహించనున్నారు. మాస్టర్ ట్రైనర్ వెంకటరమేష్ బీఎల్ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈఆర్ఓ, తహసీల్దార్ నాగరాజు, ఎలక్షన్ టీటీ సుజాత హాజరయ్యారు.

యాజమాన్య పద్ధతులతోనే మంచి దిగుబడి

బొమ్మనహాళ్: యాజమాన్య పద్ధతులతో పంటలు పండిస్తే మంచి దిగుబడి వస్తుందని ఏఓ సాయికుమార్ అన్నారు. మంగళవారం గోవిందవాడ, దర్గాహొన్నూరులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు.

ఉరవకొండ రూరల్: రైతులు పంటల సాగు చేసే సమయంలో అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడి వస్తుందని ఏఓ రామకృష్ణ తెలిపారు. మంగళవారం రేణుమాకులపల్లి, నింబగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఉద్యాన పంటలే లాభసాటి

కూడేరు: మామిడి, జామ, నేరేడు, సపోట తదితర పండ్లమొక్కల పెంపకంతో లాభసాటిగా ఉంటుందని ఎంపీడీఓ కుళ్లాయి స్వామి తెలిపారు. మంగళవారం కడదరకుంటలో ఉపాధిహామీ కింద రైతు ఓబుల కృష్ణ రైతు పొలంలో మొక్కలు నాటి నీరు పోశారు. సర్పంచ్ లలితమ్మ, ఏపీఓ పోలేరయ్య, ఇంజినీర్ రాజేష్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక లాభాలు సాధించొచ్చని ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు. మంగళవారం దర్గాహొన్నూరుకు చెందిన రైతు వంద్రప్ప పొలంలో ఉపాధి హామీ కింద సపోట మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తిదారులకు రుణాలివ్వాలి

బొమ్మనహాళ్: కులవృత్తిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందించారు. కులవృత్తులను ప్రోత్సహించాలని కులవృత్తుల సంఘం మండల ఇన్‌చార్జ్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. కుల సంఘాల నాయకులు తేజ, చంద్రశేఖర్, శంకర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

పల్లెవనం ఏర్పాటుకు భూమి పూజ

బెళుగుప్ప: తగ్గుపర్తిలో పల్లెవనంలో భాగంగా రూ.10 లక్షలతో చేపట్టే పనులకు సర్పంచ్ మౌనిక అధ్యక్షతన మంగళవారం భూమి పూజ చేశారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఈఓఆర్డీ శివరంజని, సహకార సంఘ మాజీ అధ్యక్షుడు వెంకటనాయుడు, సెక్రటరీ శంకర్ పాల్గొన్నారు.

మొహర్రం వేడుకల్లో ఘర్షణ

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో మంగళవారం మొహర్రం వేడుకల్లోలో భాగంగా పీర్ల ఊరేగింపులో ఘర్షణ జరిగింది. పాత బస్టాండ్‌లో యువకులు రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణ పడ్డారు. డీఎస్పీ రవిబాబు, సీఐ యువరాజ్, పోలీసు సిబ్బంది ఇరు వర్గాలను చెదరగొట్టారు.

సంక్షేమ సారథి వైఎస్సార్



రాయదుర్గంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి తదితరులు



బొమ్మనహాళ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కళ్యాణదుర్గంలో రక్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ నేతలు ఉమా, తిప్పేస్వామి తదితరులు



గుమ్మఘట్టలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



కుందుర్పిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత ఉమా ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ హనుమంతరెడ్డి, జిల్లా పార్టీ అనుబంధ విభాగాల నాయకులు గోపాలరెడ్డి, మంజు, మహేష్‌స్వామి, తలారి సత్తి, కన్వీనర్లు గోళ్ల సూరి, ఎమ్మెస్ రాయుడు, మండల ఉపాధ్యక్షుడు నాగరాజ రెడ్డి, రాము, తాలూక అనుబంధ విభాగాల అధ్యక్షులు పాతలింగ, అభిలాష్‌రెడ్డి, తిప్పేస్వామి, సంజీవ, సునితమ్మ, సంధ్యరాణి, మండల పార్టీ ,అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: సంక్షేమ సారథి వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా జరిగాయి. పట్టణంలోని బళ్లారి రోడ్డు, ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్దనున్న వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు మెట్టు విశ్వనాథరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ మేకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు గోల్డ్ ఇస్మాయిల్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉషారాణి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాళ్ల శివకుమార్, కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదాదేవి, శ్రీలక్ష్మీ, పోరాళ్ల గోవిందరాజులు, శివపుత్ర, పైతోట సంజీవప్ప, మంజునాథ, అనుబంధ కమిటీ నాయకులు చుంచుల నాగప్ప, హంపారెడ్డి, నాగరాజురెడ్డి, మాధవరెడ్డి, బషీర్ అహ్మద్, గౌని శ్రీరామిరెడ్డి, అరవా శివప్ప, నిజాముద్దీన్, దివాకర్, తిప్పేస్వామి, అరవింద్‌బాబు, ప్రశాంత్‌యాదవ్, రవి, దొడగట్ట ఆంజనేయులు, హనుమంతరాయుడు, నగేష్, సూరి, ప్రవీణ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రమైన కూడేరులో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ రామచంద్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నేతలు వడ్డే గంగాధర్, మంజునాథ్ రెడ్డి, కేశన్న, శంకర్ నాయక్, హనుమంతరెడ్డి, రామదుర్గం క్రిష్టప్ప, రామాంజనే యులు, సుబ్బారెడ్డి, అక్కులన్న, వెంకటేశులు, చితం బరం, చంద్రశేఖర్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం

కళ్యాణదుర్గం (కంబదూరు): కంబదూరు, నూతిమడుగులో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మరాయు డు, డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, జిల్లా బూత్ కన్వీనర్ కార్యదర్శి నీలిశంకరప్ప, తాలూ కా మైనార్టీ అధ్యక్షులు దాదు, కోఆప్షన్ ఫయాజ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు కిరణ్, అండేపల్లి రామాంజనేయులు, ఎంపీపీ తనయుడు భీమేష్, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలో జరిగిన వేడుకల్లో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, వైఎస్సార్‌సీపీ సంయుక్త రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, విభాగాల నాయకులు ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హళ్లి నాగరాజు, వేమన, దాసరి శ్రీనివాసులు, కళేకుర్తి జయరామిరెడ్డి, డాక్టర్ సోమన్న, ఆర్కే బద్రీ, ఆలూరు చిక్కణ్ణ, కురుబ తేజ, మద్రేగౌడ్, కురుబ లోకేష్, టీఎస్ఎస్ రౌఫ్, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, వన్నూరమ్మ, పూజారి రామాంజనేయులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ యువనేత, ఖోఖోఅసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై. భీమిరెడ్డి అన్నారు. మంగళవారం కొనకొండ్లలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. గూళ్యపాళ్యంలోనూ వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ రామచంద్ర, సర్పంచులు నంచర్ల ఇందిరమ్మ, జయేంద్రరెడ్డి, కురుబలక్ష్మయ్య, ఎంపీటీసీలు పాపన్న, మున య్య, ముద్దయ్య, ఈశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్య, నంచర్ల లాలెప్ప, రామక్రిష్ణ, నారాయణ, మల్లికార్జునరెడ్డి, దేవేంద్ర, ఓబుళేసు, రమేష్, శివలింగ, దూద్దెకుంటసూరి, సదా, శ్రీనివాసులు, రసూల్, రంగముని పాల్గొన్నారు.

వజ్రకరూరు: ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు మోనాలిసా అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్, సర్పంచు మల్లెల జగదీష్, నాయకులు భరత్‌రెడ్డి, ప్యాపిలి కిష్టప్ప, సామానాయక్, రఘుపతి, ప్యాపిలివీరా, హోతూరు సుభాష్, రామకృష్ణ, వీరభద్రగౌడ్, ధనుంజయ, కమలపాడు చంద్రా, రామ్లునాయక్, గోవిందు నాయక్, పూజారి సే వ్యానాయక్, ప్యాపిలిభీమా, సునిల్‌కుమార్, తట్రకల్లు కిష్టన్న, సూరప్ప, నెట్టికల్లు, రూప్లనాయక్, నారాయణస్వామి, విరుపన్న, నాగేంద్రబాబు, అంజినాయక్, సురేష్‌నాయక్ పా ల్గొన్నారు.

వజ్రకరూరు: పందికుంటలో సర్పంచు ఉమామహేశ్వరి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, నాయకులు హిమవంత్‌రాజు, కిశోర్, త్రివేంద్ర, రాజశేఖర్, వడ్డే నాగరాజు, శీనా, వేల్పుల నాగార్జున, రాజన్న, జగన్మోహన్‌రెడ్డి, భాస్కర్, బోయ ఆదినారాయణ, వేల్పుల నాగరాజు, నాయకురాలు రామాంజినమ్మ పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోనూ వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ ఎంఎస్ రాయుడు, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు వీరభద్రప్ప, అనుబంధ సంఘాల నాయకులు బోయ తిప్పేస్వామి, మహాబలి, చటాకుల రామాంజనేయులు, మిద్దె సుధాకర్, వీరాంజనేయులు, శ్యాం సుందర్ చౌదరి, నాగేంద్ర, రాజశేఖర్‌రెడ్డి, బాలు, గోపి, నాగేంద్ర, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, నరసింహులు, ఆనంద్, జీవన్ గోపాల్ రెడ్డి, చికెన్ రఫీ, కిష్టప్ప, హరికృష్ణ, నారాయణ, నాగేంద్రరెడ్డి, ఎర్రిస్వామి, నాగరాజు, తిప్పేస్వామి పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: రాయదుర్గం మండలంలో సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మండల నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. 74 ఉడేగోళంలో మండల కన్వీనర్ గొల్ల రామాంజనేయులు , వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్,దిలావర్‌బాష, శివారెడ్డి, జయణ్ణ, ఉలిగప్ప, బాబులు, శివప్ప, రాజు, చంద్ర పాల్గొన్నారు.

బెళుగుప్ప: బెళుగుప్ప, రామసాగరం, నక్కలపల్లి, బెళుగుప్ప తండా గ్రామాల్లోని వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివలింగప్ప, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామాంజనేయులు, యువజన విభాగం మండల అధ్యక్షుడు భరత్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు దేవనాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు నక్కలపల్లి రామిరెడ్డి, రమనేపల్లి రమేష్, అంకంపల్లి రుద్రానంద, గుండ్లపల్లి, పురుషోత్తం, గంగవరం ఎంపీటీసీ ప్రసాద్, నాయకులు రామేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, మారుతిరెడ్డి, ఎర్రిస్వామి, పూల ప్రసాద్, శ్రీనివాస్‌నాయక్, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, పాల తిప్పేస్వామి, మాజీ సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, అశోక్‌యాదవ్, సంతోష్‌రెడ్డి, రాము రాయల్, వేణుగోపాల్, నారాయణస్వామి, సురేష్, నరిగన్న, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, చిత్తప్ప, బ్రహ్మయ్య, బాబురెడ్డి, జగన్, నరసింహారెడ్డి, సుంకానాయక్, నరేంద్ర, పెద్దన్న, రమేష్ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, ఎంపీపీ భవాని, నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణమీనన్, రాఘవేంద్రరెడ్డి, కేఎం రాజు, కురుబ రామాంజనేయులు, అనంతరెడ్డి, చిదానందరెడ్డి, మోహన్‌రెడ్డి, రుద్రమణి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ (బొమ్మనహాళ్): బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించిన వైఎస్సార్..వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని డి.హీరేహాళ్ మండల కన్వీనర్ గోడిసెలపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భోజరాజు నాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, నాయకులు సోమలాపురం సుదర్శన్ రెడ్డి, తొండా వెంకటేశులు, సందీప్ పాటిల్, అంజిరెడ్డి, సింగారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీపీ కలమలమ్మ, సర్పంచ్ మారుతీశ్వరి, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మీ, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మండలపల్లి భీమప్ప, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్, వివిధ విభాగాల అధ్యక్షులు నాగలక్ష్మీ, శ్రీనివాసులు, కేఎస్‌రాజు, లింగప్ప, రాము, వడ్డె అంజి, నరేష్, గోశప్ప, ఇర్షాద్, వార్డు సభ్యుడు మంజు, కోఆప్షన్ ముజీ, సర్పంచులు అతావుల్లా, జగన్, లక్ష్మణమూర్తి, నాగేంద్రరెడ్డి, సుబ్రి, నాగేంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

కళ్యాణదుర్గం రూరల్: మహానేత వైఎస్సార్ అన్ని వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత ఉమా అన్నారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, పట్టణ కన్వీనర్ సుధీర్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు రేవన్న, మండల కన్వీనర్ గోళ్లసూరి, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, కోఆప్షన్ మెంబర్లు మారుతి, అబ్జల్, చాపిరి సర్పంచ్ హనుమంత్, నాయకులు తలారి సత్తి, దొడగట్ట నారాయణ, మల్లాపురం మల్లి, ప్రతాప్, బోరంపల్లి రామి రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తిరుమల వెంకటేశులు, ఆనంద్, దేవా, జాకీర్, అనిల్, వంశీ, చరణ్, బిక్కిహరి, శ్రీకాంత్, పాతలింగ, రామాంజనేయులు, తిమ్మారెడ్డి, వెంకటేశులు, బాబు, సురేష్, వెంక టేశులు, అబిబ్, పరందామ, మల్లి పాల్గొన్నారు. అనంతరం యూత్ వింగ్ అధ్యక్షుడు చరణ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పార్టీ నేతలు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

ఉరవకొండ: నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉరవకొండలో పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని, వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలితమ్మ, కొకుంట్ల వసంతమ్మ, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు చందాచంద్రమ్మ, సింగాడి తిప్పయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు బసవరాజు, లత్తవరం గోవింద్, మండల, రూరల్ సమన్వయకర్తలు ఓబన్న, ఎర్రిస్వామి రెడ్డి, పార్టీ మండల నాయకులు పచ్చి రవి, అంగదాల అంజి, కురుబ ప్రకాష్, వడ్డే ఆంజి నేయులు, కమ్మటి రామాంజనేయులు, రాయల్ మల్లి, బూదగవి ధనంజయ, ఈశ్వర్, శివ, చిన్న భీమ, రామకృష్ణ, జిలాన్, ఆసీఫ్, బెలగల్ షమ్ము, వన్నూర్‌సాబ్, బాషా, లింగన్న, నిమ్మల వెంకటరమణ, మీనుగ గంగాధర్, ఎర్రిస్వామి, బాలాజీ, జోగి హనమంతు, ఆర్‌సీ ప్రసాద్, సాధు కుళ్లాయి స్వామి, శేఖర్, అమర్నాథ్,రఫీక్ పాల్గొన్నారు.

విడపనకల్లు : మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ కరణం పుష్పావతి, మండల కన్వీనర్ కురుబ డోనేకల్లు రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కరణం భీమిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, పార్టీ మండల ఉపాధ్యక్షులు నాగేంద్ర, బీసీ సెల్ నాయకులు కురుబ గిరిబాబు, మేకల రామాంజనేయులు, కుళ్లాయిస్వామి, గోపాల్, ఓబుళమ్మ, హంచనహాల్ కేశన్న, మడకశిర, దేశాయి సిద్ధార్థ్, గాజుల చిన్న వెంకటేష్, డిష్ వెంకటేష్, జనార్దన్‌రెడ్డి, హంపయ్య, ప్రసాద్, తిమ్మరాజు, లతీఫ్, శ్రీరాములు, పెద్దన్న, మాల్యం తిక్కన్న, శశిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, గోపాల్, ఉమాశంకర్, రామాంజనేయులు, నాగరాజు, ఉలిగన్న, సత్తి, నెట్టికల్లు, సుంకప్ప, శివారెడ్డి, బద్రి, శేఖర్, ప్రతాప్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



కూడేరులో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి , నాయకులు



కణేకల్లులో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



కొనకొండ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



కంబదూరులో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



వజ్రకరూరులో..



శెట్టూరులో వైఎస్సార్‌కు నివాళి



బెళుగుప్పలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



డి.హీరేహాళ్‌లో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఆమిద్యాలలో కేక్ కోస్తున్న అభిమానులు

ఉరవకొండ రూరల్: ఆమిద్యాల గ్రామంలో సర్పంచ్ శ్రీరాములు, ఎంపీటీసీ ఓబయ్య, యువ నాయకులు సంగమేష్ , మఠం శివకుమార్, ఏటీ. ఎర్రిస్వామి, ప్రకాష్, నాగరాజు, మారుతీ, ఎస్సీ కాలనీ యూత్ గణేష్, మారుతీ, నవీన్ వేడుకలు నిర్వహించారు.

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, గోనేహాళ్ క్రాస్, గోవిందవాడ గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. పంచాయతీ రాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాక్షిపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు ఎల్.లోకేష్, పయ్యావుల సత్యన్న, కందేపల్లి రమేష్, కోటేశ్వరరెడ్డి, ప్రసాదరెడ్డి, పరమేశ్వర, జీఎం నాయుడు, ఫొటో బసవరాజు, జయరామ్‌రెడ్డి, బడిగే వన్నూరుస్వామి, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, లక్ష్మీనారాయణ, ముక్కన్న, తిప్పేస్వామి, కృష్ణ, డాక్టర్ బసప్ప, మాబు, సూర్యప్రతాప్ రెడ్డి, సతీష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, వెంకటేశులు, ఆంజనేయులు, హనుమేష్, రామకృష్ణ, సురేష్, దేవన్న, బుజ్జి, నాగరాజు, రాముడు, జగన్, మధు, ఆనంద్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలనూ మోసం చేసిన కూటమి



మాట్లాడుతున్న సమన్వయకర్త తలారి రంగయ్య



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

బ్రహ్మసముద్రం : కూటమి నాయకులు ఎన్నికల సమయంలో అలవిగాని హామీలిచ్చి, అధికారంలోకొచ్చిన తర్వాత అన్ని వర్గాలనూ మోసం చేశారని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శించారు. మంగళవారం బ్రహ్మసముద్రం సమీపంలోని గోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప హాజరయ్యారు. రంగయ్య మాట్లాడుతూ ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో సాధ్యంకాని హామీలను ఇచ్చి, ఎన్నిలకలో గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు, రైతులు, యువతను నట్టేట ముంచినట్లు విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా సూపర్ సిక్స్ హామీలకే గతిలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం గాలికొదిలేసిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని మద్యం షాపుల్లోనూ ఒక్కో మద్యం బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు ఏ ట్యాక్స్ విధిస్తున్నారన్నారు. అక్రమంగా మట్టి, ఇసుక, రాళ్లనుకూడా అమ్ముకుంటున్నారన్నారు. ఏట్యాక్స్ అంటే..అమిలినేని ట్యాక్స్ అని వివరించారు. మొన్న జరిగిన ఈ స్టాంప్ కుంభకోణం విషయాన్ని మరిపించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన సంక్షేమాన్ని వివరిస్తూ, కూటమి నేతలు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయిలో ఇంటింటా వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు పూజా, రామ్మోహన్, ఎంపీటీసీ నరసింహ, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

సంక్షిప్త సమాచారం

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

కూడేరు: వర్షాభావం దృష్ట్యా వేరుశగనకు ప్రత్యామ్నాయంగా ఆముదం, కంది తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు సిద్ధమవ్వాలని ఏఓ శుభకర్ సూచించారు. మంగళవారం బ్రాహ్మణపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఏఈఓ రాఘవేంద్ర, డీఆర్‌సీ ఏఓ రుమన బేగం, ఏఈఓ అలేఖ్య, వీహెచ్‌ఏ పుల్లప్ప పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్‌గా సింగాడి

ఉరవకొండ (విడపనకల్లు): ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోకన్వీనర్‌గా పాల్తూరుకు చెందిన సింగాడి రాజశేఖర్‌ను జిల్లా ఇన్‌చార్జ్ చిన్నసుబ్బారావు నియమించారు. మంగళవారం పాల్తూరులో రాజశేఖర్‌ను అభినందించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు హరి గోపాల్, ఎర్రిస్వామి, మల్లెల జగదీష్, అధ్యక్షులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరులో ఇరువర్గాల ఘర్షణ

శెట్టూరు: బచ్చేహళ్లిలో సోమవారం అర్ధరాత్రి మొహ ర్రం సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. గ్రామానికి చెందిన నాగన్న, గంగమ్మ, జశ్వంత్, వన్నూరక్క, తిప్పేస్వామిపై అదే గ్రామానికి చెందిన పాతన్న, శ్రీకాంత్, నరసింహ, శీనప్ప, దినేష్, తిమ్మరాయుడు దాడికి దిగారు. ఈ దాడిలో నాగన్న, గంగమ్మ, జశ్వంత్, వన్నూరక్క, తిప్పేస్వామి గాయపడ్డారు. వారిని వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భక్తి శ్రద్ధలతో జలధి వేడుకలు



బెళుగుప్ప జలధికి తరలివెళ్తున్న పీర్లస్వాములు



కళ్యాణదుర్గంలో ఊరేగుతున్న పీర్లు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ, మండల పరిధిలోని ముదిగల్లు, దొడగట్ట, గోళ్ళ, శిబాయి, కొత్తూరు, పాపంపల్లి, బోరంపల్లి, హులికల్లు, ఇట్లంపల్లి, తూర్పుకొడిపల్లి, బోయలపల్లి గ్రామాల్లో మంగళవారం మొహర్రం వేడుకలు ముగిశాయి. సాయంత్రం పీర్ల దేవుళ్లను గ్రామాల్లో ఊరేగించి జలధికి తరలించారు. ముదిగల్లు గ్రామంలో పీర్లను ఊరేంగించారు.

కూడేరు: మండల కేంద్రమైన కూడేరు, కడదరకుంటలో పీర్లస్వాములు మంగళవారం జలధికి తరలివెళ్లాయి. కూడేరులో వేకువ జామున పెద్ద వన్నూరుస్వామి, చిన్నవన్నూరు స్వామి, కుళ్లాయి స్వామి, మౌలాలి పీర్ల దేవుళ్లు అగ్నిగుండ ప్రవేశం చేశాయి.

బెళుగుప్ప: మండల వ్యాప్తంగా మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెళుగుప్పలో వన్నూరస్వామి పీర్లచావడి వద్ద పీర్లస్వాములను మంగళవారం ఊరేగించారు. అనంతరం అగ్నిగుండ ప్రవేశం చేశారు. సాయంత్రం భక్తులు పీర్లస్వాములకు బెల్లం చదివింపులతో పీర్ల స్వాములు జలధికి తరలివెళ్లాయి. మండలంలోని శ్రీరంగాపురం, గుండ్లపల్లి, శీర్పి, ఆవులెన్న, అంకంపల్లి, ఎర్రగుడి, గంగవరం, బూదవర్తి గ్రామాల్లోని జలధికి తరలివెళ్లాయి. ఎస్ఐ శివ ఆధ్వర్యంలో శాంతిభద్రతలు పర్యవేక్షించారు.

రాయదుర్గంటౌన్: మండలంలోని వేపరాల, కెంచానపల్లి గ్రామాల్లో మొహర్రం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చివరి రోజు చావిడిల్లో కొలువుదీరిన పీర్లను పూలు, ప్రత్యేక వస్త్రాలతో అలకరించి, గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఊరేగింపు అనంతరం పీర్లను జలధికి తరలించారు. సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

గుమ్మఘట్ట: మండలంలోని గలగల, కలుగోడు, నేత్రపల్లి, గొల్లపల్లి, బేలోడు, కేపీ దొడ్డి, 75 వీరాపురం, పూలకుంట, గోనబావి గ్రామాల్లో పీర్ల స్వాములను మంగళవారం ఘనంగా ఊరేగించారు. బెల్లం, చక్కెర తూకం వేయించి, మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం జలధికి తరలించారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే నిధుల మంజూరు

ఉరవకొండ: నియోజకవర్గంలో గత ప్రభుత్వం తాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు చేయడం సరికాదని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. తాగునీటి ఎద్దడి తీర్చడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే దాదాపు రూ.65.94 కోట్లు నిధులు విడుదల చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. కూటమి ప్రభుత్వం కేవలం రూ.16 కోట్లు ఖర్చుపెట్టి, తామేదో చరిత్ర సృష్టించామని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2022లోనే వైఎస్ జగన్ ఉరవకొండలో శాశ్వత నీటి ఎద్దడిని తీర్చేందుకు రూ.65 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. తానే స్వయంగా జగన్ దృష్టికి ఈఎన్‌సీ ద్వారా ప్రతిపాదనలు అందించామని గుర్తు చేశారు. దీంతో పాటు జేజేఎం ద్వారా దాదాపు రూ.7668.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో 918 విడుదల చేసిందన్నారు. ఈనిధుల్లో ఉరవకొండ నియోజకవర్గంలో 135 పనులకు రూ.65.94 కోట్లకు ఆమోద ముద్ర వేశారన్నారు. అనివార్య కారణాల వల్ల పనులు ప్రారంభం కాలేదన్నారు. తాను తాగునీటి నిధులతో పాటు నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించడానికి 9 సబ్‌స్టేషన్‌లు మంజూరు చేయించామన్నారు. మంత్రి కేశవ్ కూటమి ప్రభుత్వంలో మంజూరయిన నిధులు, చేసిన పనుల గురించి చెప్పుకుంటే బాగుటుందని హితవు పలికారు.

'బెరాక వృద్ధాశ్రమానికి భూమి కేటాయించలేదు'

కూడేరు: గొటుకూరులో నిర్వహిస్తున్న బెరాక వృద్ధాశ్రమానికి సెంటు స్థలం కూడా కేటాయించలేదని ఇన్‌చార్జ్ తహసీల్దార్ మహబూబ్ బాషా స్పష్టం చేశారు. మంగళవారం కూడేరులో తన చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆశ్రమ స్థలాన్ని అధికారులు, రాజకీయ నేతలు కబ్జా చేస్తున్నారని నిర్వాహకుడు శ్రీరాములు ఆరోపించడంలో వాస్తవం లేదన్నారు. సర్వే నం. 69,72లో 2 ఎకరాలు ఆశ్రమానికి కేటాయించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారన్నారు. ఆయనకు మంజూరు చేస్తున్నట్లు అనుమతులు ఏవీలేవన్నారు. నిర్వాహకుడే చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని, దోబీఘాట్ గుంతలను ఆక్రమించుకున్నాడన్నారు. డీటీ ఉదయ్ భాస్కర్, సీఐ రాజు, రీసర్వే డీటీ ప్రసాద్ పాల్గొన్నారు.